నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
బుధవారం | 31 జనవరి 2024 పేజీలు 8

# మహాత్మగాంధీనే మరిచారు..!

## గాంధీ వర్ధంతికి నివాళులర్పించని జిల్లా నేతలు





వర్ధంతిని నోచుకోని గాంధీజీ విగ్రహాలు

కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్: కర్నూలు నగరంలో గాంధీ వర్ధంతి సందర్భంగా నేతలు గాని, అధికారులు గాని, ప్రజా సంఘాలు గాని, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు గాని, ప్రముఖులు గాని ప్రధాన కూడళ్లలో ఉన్న గాంధీ విగ్రహాలకు ఎవరూ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించలేదు. ఏమైనా ధర్నాలు గాని, ఆందోళనలు గాని ఉంటే ముందుగా గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు ఇవ్వడం, సెల్ఫీలు దిగడం, ఫోటోలకు ఫోజులు ఇస్తుంటారు. నగరంలోని మిగతా 2లో



హెచ్ కైరవాడి వీఆర్వో, వీఆరేనని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు

- వీఆర్వో, వీఆర్ఎ(తలారి)పై కేసు నమోదు
- అడంగల్, పాస్‌పుస్తకాలు ఇప్పించేందుకు రూ.10వేలు డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన హెచ్.కైరవాడి రైతులు

# హెచ్ కైరవాడి సచివాలయంపై ఏసీబీ దాడులు

గోనెగండ్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని హెచ్.కైరవాడి గ్రామ సచివాలయంపై మంగళవారం సాయంత్రం ఏసీబీ అధికారులు పథకం ప్రకారం దాడులు చేశారు. ఈ దాడులలో హెచ్ కైరవాడి సచివాలయ వీఆర్వో బోయ రామకృష్ణ వీఆర్ఎ (తలారి) మల్లేష్ లు రైతులతో లంచంగా డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. రామకృష్ణ మల్లేష్ పై ఏసీబీ అధికారులు తీసుకువచ్చి ద్రావణం ను చల్లడంతో తీసుకున్న చోట్ల రంగు మరింది. దీంతో రామకృష్ణ మల్లేష్ లు లంచం తీసుకున్నట్లు ఏసీబీ అధికాన శ్రీలు ధృవీకరించారు. అనంతరం ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి విలేకరులతో మాట్లాడుతూ హెచ్ కైరవాడే గ్రామానికి చెందని బోయ నల్లబోతుల రంగస్వామి, మిగతా 2లో

## గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం

# మన ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యం

- గంగుల కుటుంబం ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసింది
- ప్రజల మధ్య ఉన్న నాయకులకే ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారు : మంత్రి రోజా



ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ : గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తోనే సాధ్యమని సాంస్కృతిక క్రీడల శాఖ మాత్యులు ఆర్కే రోజా అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని మిగతా 2లో

## కర్నూలు ఎంపీ బరిలో

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఎంకె.రాజశేఖర్

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడుని కలిసి విన్నపం



బీటీనాయుడుకు వినతి అందజేస్తున్న దృశ్యం

కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి: కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ సీటు తమకు కేటాయించాలని ఆస్పరి మండలం ములుగుందం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కురువ రాజశేఖర్ కోరారు. బుధవారం ఆయన టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీనాయుడును కలిసి తన వివరాలను అందజేశారు. తాను ఇప్పటికే టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలిసి తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని కోరినట్లు బీటీనాయుడుకు వివరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో బీసీలు ముఖ్యంగా కురువ సామాజికవర్గం బలంగా ఉందన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి తమ కుటుంబానికి రాజకీయ అనుబంధం ఉందన్నారు. గతంలో తన పెద్దనాన్న ఉచ్చప్ప టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారని పేర్కొన్నారు. తమ కుటుంబంలో తన తండ్రి కురువ లింగారెడ్డి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ కర్నూలు పార్లమెంటు పరిధిలోని రైతులందరితో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు.

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన

## పెండింగ్ పనులను త్వరితగతిన

# పూర్తి చేయండి



ఎస్ఎస్ఏ పీవో విజయజ్యోతి, పంచాయతీరాజ్ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఈడబ్ల్యుఐడీసీ లక్ష్మి నారాయణ, కర్నూలు మున్సిపల్ సిబ్బంది, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, గూడూరు మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి: అన్ని పోలింగ్ కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను ఫిబ్రవరి 5వతేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలింగ్ కేంద్రాలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై సంబంధితాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు కల్పించాల్సిన సదుపాయాలపై సంబంధిత శాఖలు చేస్తున్న పనులపై ఆరా తీశారు. అందులో పంచాయతీరాజ్ 212, ఆర్‌డబ్ల్యుఎస్ 420, ఎస్ఎస్ఏ 487, కేఎంసీ 442, గూడూరు 8, ఎమ్మిగనూరు 82, ఆదోని 159, ఈడబ్ల్యుఐడీసీ 293 పనులు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. వర్క్ ఇన్‌స్పెక్టర్లతో పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో మధుసూదన్‌రావు,



# ఆర్థికశాఖమంత్రి బుగ్గనకు సన్మానం

బేతంచెర్ల, మేజర్‌న్యూస్ : బేతంచెర్ల పట్టణంలోని దుర్గా పేట కాలనీ చెందిన తిక్క వెంకటేశ్వర్లను డోన్ డివిజన్ ఎస్సీ ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా ఎంపిక కావడం జరిగింది. మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ ను మర్యాదపూర్వకంగా మిగతా 2లో

## హెచ్ కైరవాడి సచివాలయంపై ఏసీబీ దాడులు

(మొదటిపేజీ తరువాయి)

బోయ హనుమంతు. బోయ శివశర్మ బోయవిష్ణు బోయ మహేష్లకు సర్వేనెంబరు 239/2, 240–5, 242 లో 9.45 ఎకరాల పొలం ఉంది. ఈ పొలం వారికి వారసత్వం గా వచ్చింది. అయితే వారి పొలంను విభాగాలు చేసి అడంగల్ ఎక్కించి, పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేందుకు గాను విఆర్వో రామకృష్ణ వారి దగ్గర నుంచి రూ. 10వేలు లంచంగా డిమాండ్ చేశారు. దీంతో మా ఆస్తిని మాకు ఇవ్వడానికి ఎందుకు లంచం ఇవ్వాలని తలచిన బోయ హనుమంతు, బోయ రంగస్వామిలు కర్నూలు లోని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రైతులు ఏసీజ్ అధికారులు పన్నిన పదకం ప్రకారం మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు రామకృష్ణ కు డబ్బులు ఇవ్వడానికి వెళ్లగా తలారి మల్లేష్ వ్వార రూ. 10 రామకృష్ణ తీసుకుంటున్న ప్పుడు ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి, సీఐ తేజేశ్వరరావు, కృష్ణారెడ్డి, వంశీనాధులు పడుతున్నట్లు తెలిపారు. విఆర్ఓ రామకృష్ణ తలారి మల్లేష్ పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అధికారులు పనులకు డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే 14400 బోట్స్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం, ఇవ్వాలని కోరారు .


వీఆర్వో నుంచి స్వాధీనం చేసుకున్న రూ.10వేల నగదు

## ఆర్థికశాఖ మంత్రి బుగ్గనకు సన్మానం

(మొదటిపేజీ తరువాయి)

కలిసి శాలువులతో, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మరియు కాలనీవాసులు భాస్కర్ ,నడ్డి శ్రీనివాసులు, మురళి సుందర రాజు రమేష్ కోట్ల మధు అంబాపురం మధు మసి మద్దయ్య గజ్జి మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీనే మరిచారు..!

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా పరిషత్, కలెక్టరేట్, జిల్లా కోర్టు, బిర్లాగేట్, హాస్పిటల్, డీఎంహెచ్వో కార్యాలయం, షరీన్నగర్ గాంధీ మహాత్ముని విగ్రహాలను శుభ్రం చేయకపోవడం శోచనీయమని నగర వాసులు అభిప్రాయపడుతున్నారు.



## వైకాపా పాలనకు చరమగీతం పాడాలి


ఎర్రమఠంలో కరపత్రాలను అందజేస్తున్న టీడీపీ నాయకులు

**కొత్తపల్లి, మేజర్న్యూస్ :** వైకాపా పాలనలో ఎక్కడా అభివృద్ధి లేదని ప్రతి ఒక్కరు నష్టపోయారని ఇలాంటి పాలనకు చమర గీతం పాడాలని రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య తెలిపారు. మంగళవారం మండలంలోని ఎర్రమఠం గ్రామంలో మండల కన్వీనర్ నారపురెడ్డి అధ్యక్షతన భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీ మానిఫెస్టో పత్రాలను అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా పాలనలో అభివృద్ధి లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే చంద్రబాబు ముఖ్యమంత్రి అయినట్లయితే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుంద న్నారు. ప్రతిఒక్కరు తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, నందికొట్కూరు ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి లింగస్వామి గౌడ్, పరమేశ్వర రెడ్డి, లింగన్న, వెంకటస్వామి, వెంకటరెడ్డి, శివారెడ్డి, బుచ్చిరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కుష్టులేని గ్రామంగా
## జాతిపిత గాంధీ కన్న కలలు నెరవేరుద్దాం
### – వైద్య ఆరోగ్యశాఖ

**వెలుగోడు, మేజర్న్యూస్ :** పట్టణం లోని మూడవ సచివలయం నందు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్ర మాన్ని వైద్య సిబ్బంది నిర్వ హించారు. జాతి పిత మహాత్మాగాంధి 76వ వర్ధంతిని పురష్కరించుకొని ఆయనకు నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, గ్రామాల్లో కుష్టు రహిత గ్రామాలుగా చేస్తామని అదే విధంగా ప్రతి ఇంటికి తిరిగి సర్వే చేస్తామని, ఎవరికైనా చర్మంపై స్పర్శలేని మచ్చలు, చెవులమీద, ముఖంమీద కణతులు ఉన్నవారు చేతులపై స్పర్శ, కనురెప్పలు, కనుబొమ్మలు, వెంట్రుకలు రాలినా కుష్టువ్యాధి లక్షణాలుగా గుర్తించి వారిని కుటుంబ సభ్యులకైనా, ఇరుగు పొరుగు వారికైనా ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయుటకు బహుళ ఔషధ చికిత్స మందులు అందించుటకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జైపాల్, సూపర్వైజర్ మధుసూదన రెడ్డి, ఎంఎల్హెచ్పిపి వెన్నెల, గీత, ఏయన్ఎంలు భావన, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది

### గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం
# మన ముఖ్యమంత్రి జగన్తోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి రోజా, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తనకు ఆహ్వానించిన గంగుల కుటుంబానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో క్రీడాకారులలోని ఆణిముత్యాలను వెలికి తీయడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర 15 వేల 4 సచివాలయాల్లో ఈ క్రీడలను నిర్వహించడం జరిగిందన్నారు. యువతకు దేహదారుడు తో పాటు మానసిక ఆరోగ్యాన్ని ఈ క్రీడలు ఆడడంవల్ల పెంపుతుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయికి కూడా క్రీడాకారులు రాణించవచ్చున్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి దగ్గరికే వచ్చి మీకు సర్వీసు అందజేయడం జరుగుతుందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం వైయస్ జగన్ తోనే సాధ్యమన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మీ ఇంటికే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారన్నారు. గంగుల కుటుంబం ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని మీరు వారిని ఆదరించాలన్నారు. ప్రజల మధ్యన ఉన్న నాయకులనే వైయస్ జగన్ గుర్తిస్తారన్నారు. ప్రజల్లో లేనివారికి పక్కన పెడతారన్నారు. ఎన్నికలు వస్తున్నాయని సంక్రాంతి పండుగకు గూడు బసవన్నలు వచ్చినట్లు ప్రతిపక్షాల వారు వస్తున్నారని వారు ఏమి చేస్తారో ఎవరికి చెప్పరని మీరు వారికి తరిమికొట్టాలని ప్రజలకు సూచించారు. 2014లో చంద్రబాబు గెలవడంతో రాష్ట్ర అభివృద్ధి కుంటూ పడిందన్నారు. బాబు పాలనలో స్కీంలు లేవు కానీ స్కామ్ లు ఉన్నాయన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లడం ఖాయం అన్నారు. ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబంగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 30 సంవత్సరాలు మరల అధికారంలోకి ఉండేలా ప్రజలు దీవించాలన్నారు.


మాట్లాడుతున్న మంత్రి రోజా

## కుష్టువ్యాధిపై అవగాహన

**నంద్యాలఅర్బన్, మేజర్న్యూస్ :** కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని జిల్లా అధనపు వైద్యాధికారి ఎం.శారదా బాయి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు మహాత్మా గాంధి వర్ధంతిని జాతీయ కుష్టు నిర్మూలన దినంగా జరుపుతున్న సందర్భంగా మహాత్మా గాంధి చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుండి 15 రోజులపాటు నిర్వహించే కుష్టు వ్యాధి నిర్మూలనపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలకు కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఈ వ్యాధిని త్వరగా గుర్తించి నిర్మూలిస్తే ఒకరినుండి మరొకరికి వ్యాప్తి చెందకుండా అరికట్ట వచ్చున్నారు. కుష్టు వ్యాధికి ఎండీటీ మందులు పూర్తిగా ఉచితంగా పొందవచ్చున్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాఖ అధికారి డాక్టర్ వరప్రసాద్ కుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించిన కలెక్టర్ సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, ఆర్ఎంఓ డాక్టర్ శిరీష, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ పరిపాలన అధికారి డాక్టర్ చంద్రశేఖర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్లు జగదీష్, చంద్రారెడ్డి, కాంతారావు నాయక్, సునీత, మెడికల్ ఆఫీసర్లు, ఏయన్ఎంలు, ఆశాలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.


కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారులు

## గ్రామంలో అభివృద్ధికి కృషి

**గడివేముల, మేజర్న్యూస్ :** మౌళిక వసతు లను ఏర్పాటు చేస్తూ గ్రామంలో అభివృద్ధికి కృషి చేస్తున్నామని గని ఉప సర్పంచ్ ఆనంద్ రెడ్డి తెలిపారు. సోలార్ ఫండ్స్తో నిర్మించిన ప్రహారి గోడను మంగళవారం పంచాయితి రాజ్ మనోహర్, స్పెషల్ ఏఈ నారాయణ రెడ్డిలు తనిఖీ చేశారు. ప్రహారి గోడ నిర్మాణ నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఉప సర్పంచ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సహకారంతో నిధులు వెచ్చించి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పొలలకు వెళ్లే రస్తాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో రోడ్లు, పక్కా భవనాలు, సాగునీరు, త్రాగునీరు, పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలను ముఖ్యమంత్రి కేటాయించిన పనులను ప్రారంభించి పూర్తి చేశామన్నారు. మజారా గ్రామమైన వైద్య తాండ గ్రామంలో అన్ని విధలుగా అభివృద్ధి పనులు చేశామని రైతులు పొలలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నందు వల్ల వాటిని దృష్టిలో పెట్టుకొని దాదాపు రూ.6 కోట్లతో ఎన్ఆర్ఈజీయస్ నిధులతో 16 రహదారులను వేశామన్నారు. దాదాపు రూ.2 కోట్లతో గని గ్రామ చెరువులో పూడిక మరియు ప్రధాన కట్టను బలపరచి పనులు మరియు తూముల ఆధునికీకరణ, సీఫేజ్ నీరు రాకుండా రాతి కట్టడం నిర్మాణ పనులు చేపట్టామ న్నారు. రూ.90లక్షలతో రెండు గ్రామాలకు వాటర్ ట్యాంకులు నిర్మించి పైపులైన్ ద్వారా వైద్యతాండ గ్రామంలో ఇంటింటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేశామన్నారు.


నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

### జగనన్న ఆరోగ్య సురక్ష
## పేదలకు రక్ష : ఎంపిపి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష అని ఎంపిపి నారాయణ దాసు పేర్కొన్నారు. మంగళ వారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష 5వ సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే జగనన్న ధ్యేయమ న్నారు. వైద్య సిబ్బంది గ్రామాల వద్దే మందు లను పంపిణీ చేస్తారాన్నారు. ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం అవసరమైతే ఆరోగ్య శ్రీ కింద కార్పొరేట్ ఆసుపత్రులకు రెఫర్ చేసి మెరుగైన వైద్యం అందేలా చూస్తామన్నారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కవితారెడ్డి, మాజీ సర్పంచు సోమశేఖర్, టిఎండి హుసేన్, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీఓ మేరి సేవలు మరువలేనివి


ఎంపీడీఓను సన్మానిస్తున్న అధికారులు

**కొత్తపల్లి, మేజర్న్యూస్ :** మండలంలో ఎంపీడీఓ మేరి చేసిన సేవలు మరువ లేమని మండల విద్యాధికారి శ్రీరాములు, పంచాయితి రాజ్ ఏఈ రామచంద్రయ్య, పంచాయితి కార్యదర్శులు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సాధారణ బదిలీలలో భాగంగా ఎంపీడీఓ మేరి అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఏఓ సుబ్రమణ్యం అధ్యక్షతన ఎంపీడీఓ మేరికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జనవరి 26వతేదీన ఎంపీడీఓ మేరికి కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకోవడడంతో మండల అధికారులు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అధికారికి బదిలీ తప్పదని తెలిపారు. ఎంపీడీఓ మేరి అధికారుల సమన్వయంతో మండలంలో పలు అభివృద్ధి పనులు చేసి జిల్లాలో ప్రథమ స్థానం నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నిశాఖల అధికారుల సమన్వయంతోనే మండలాన్ని ప్రథమ ప్రదంలో నిలిపి ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరికీ తనకు సహకరించిన ప్రతి అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నీ విజేత గట్టు స్ట్రైకర్స్ జట్టు



విజేతగా నిలిచిన స్ట్రైకర్స్ జట్టుకు షీల్డ్, నగదును అందజేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. హోరా హోరీగా సాగిన వాలీబాల్ పోటిల్లో మొదటి బహుమతి ఎమ్మిగనూరుకు చెందిన గట్టు స్ట్రైకర్స్ జట్టు విజేతగా నిలిచింది. వీరికి 40 వేల రూపాయలు నగదు, ట్రోఫీని అందించారు. రెండవ స్థానంలో నిలిచిన చెట్నపల్లి సిక్సర్స్ జట్టుకు 30 వేల నగదు, మూడో బహుమతి కర్నూలు స్టేడియం జట్టుకు 20 వేల నగదు, నాలుగో బహుమతి రాయచూరు జట్టుకు 10 వేలు నగదును వైసీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది జాతర సందర్భంగా ఇలా వివిధ క్రీడా పోటీలు నిర్వహించడం ఆనవాయితీ, ఇలాంటి క్రీడా పోటీల ద్వారా తమ క్రీడా ప్రతిభ బయట పడుతుందన్నారు. పోటిల్లో గెలుపు ఓటమిలు సమానంగా తీసుకోని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మోహన్ రెడ్డి, నాయకులు బుట్టా రంగయ్య, రియాజ్ అహమ్మద్, కొమ్ము రాజశేఖర్, బాబా ఖాన్, పాల శ్రీనివాస రెడ్డి, విక్రం, రఘు, సూరజ్, గౌడ్, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## గౌండా లాలాను పరామర్శించిన బీసీ రాజారెడ్డి



గౌండా లాలాను పరామర్శిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణం ఈద్గా నగర్‌కు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త గౌండా లాలాను బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పరామర్శించారు. లాలా ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీసీ రాజారెడ్డి మంగళవారంనాడు లాలా ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, రాయలసీమ సలాం, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్ల నిధుల స్వాహా పై విచారణ



ఉపాధ్యాయులను విచారణ చేస్తున్న డిప్యూటీ డీఈవో

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** 2023-24 విద్యాసంవత్సరంలో గోనెగండ్ల మండలంలోని పలుపాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్ లను పాఠశాలలకు సరఫరా చేసే నిధులను అప్పటి ఎంఈవో వినోద్కుమార్ స్వాహా చేశారని ఆరోపణలు రావడంతో మంగళవారం ఆదోని డిప్యూటీ డీఈవో వెంకటరమణారెడ్డి గోనెగండ్ల ఉపాధ్యాయులు, సీఆర్పీలతో విచారణ చేపట్టారు. అప్పటి రికార్డులను పరిశీలించారు. ఆయా పాఠశాల ల ఉపాధ్యాయులను జరిగి విషయం పై ఆరా తీశారు. ఈ విషయం పై విచారణ అధికారి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గత ఏడాది విద్యాసంవత్సరంలో గోనెగండ్ల మండలంలోని పలుపాఠశాలలకు జగనన్న విద్యాకానుక కింది విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు అందించడం జరిగింది. అయితే ఎంఈవో కార్యాలయం నుంచి పాఠశాలలకు చేర్చే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. అయితే ఎంఈవో కార్యాలయం నుంచి పాఠశాలలకు చేర్చే విషయంలో ప్రభుత్వం నుంచి విడుదలయిన సొమ్మును అప్పటి ఎంఈవో వినోద్కుమార్ స్వాహ చేశారని పలు విద్యార్థి సంఘాలు కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేసేందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యాకానుకలో వచ్చే సొమ్మును కూడా స్వాహ చేసే అధికారులు ఉంటారా అని మ ండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## సర్పంచ్‌ల దీక్షకు బీటీ నాయుడు మద్దతు



బీటీ నాయుడుతో సర్పంచ్‌లు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** సర్పంచ్‌ల నిధులు విధులుపై మంగళవారం కర్నూల్ జిల్లా కేంద్రంలో చేసిన నిరహార దీక్షకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు,గౌరు వెంకట్‌రెడ్డి, కొడుమూరు ఇన్‌చార్జ్ ఆకేపోగు ప్రభాకర్‌లు మద్దతు ఇచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్‌ల సంఘం ఆదోని డివిజన్ అధ్యక్షుడు ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దాదపు 14 వేల కోట్ల గ్రామా పంచాయితీకి రావాల్సిన నిధులను దారి మళ్లించిందని విమర్శించారు.దింతో గ్రామాల అభివృద్ధి చేయలేక ప్రజలతో తిట్టించుకునే పరిస్థితి మాకు ఏర్పడిందన్నారు.సర్పంచ్‌లుగా గెలిచి విగ్రహామూర్తులు అయ్యామని ప్రభుత్వం మా నిధులు,విధులను ఆక్రమించడం సబబు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే గ్రామ పంచాయితీలకు నిదులను సమకూర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యాక్రమంలో పంచాయితీ రాజ్ ఛాంబర్ బిర్రుప్రతాఫ్‌రెడ్డి,సర్ఫంచ్‌లు బాగ్యరత్నం,వందవాగలి సర్పంచ్ భర్త శేషన్న పాల్గొన్నారు.

## రెండు కార్లు నీరందిస్తా – బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**– రైతులను నట్టేట ముంచిన ఎమ్మెల్యే శిల్పా**
**– వైసీపీ నుండి టీడీపీలోకి పలువురు చేరిక**



టీడీపీ పార్టీలో చేరిన టీఎన్‌యఫ్ఎస్ అధ్యక్షుడు ఓంకార్, సహచరులు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్:** తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నియోజకవర్గంలో రైతులకు రెండు కార్లు నీరందించి అండగా ఉంటానని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కడమల కాల్వ గ్రామంలో వైసీపీకి చెందిన పలువురు స్థానిక నాయకులు మద్దిగారి బలరాముడు, మద్దిగారి మధన భూపాల్ ఆధ్వర్యంలో టీఎన్‌యఫ్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓంకార్‌తో సహా 30 కుటుంబాలు టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. వారికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత్రణ పాలన అధికారంలో ఉందని టీడీపీ నాయకులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. అలాగే నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పాతో పాటు కొంతమంది అనుచరులు టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టి భయాందోళనలకు గురి చేస్తున్నారని ఇప్పటివరకు చూడని బుడ్డా రాజశేఖర్ రెడ్డిని చూస్తారని వైసీపీ నాయకులను హెచ్చరించారు. నియోజకవర్గంలో పేదల అభివృద్ధి కోసం రాజకీయాలు చేయాలి కానీ పార్టీల పరంగా వ్యక్తులను హింసిస్తే బుడ్డాతో ఢీ కొట్టాలని వైసీపీ నాయకులకు తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగం, నిత్యావసర ధరలు పెరిగి పోయాయన్నారు. తెలుగుగంగ లైనింగ్ పేరుతో కమీషన్లకు పాల్పడుతూ రైతులకు నీరు ఇవ్వకుండా ఎమ్మెల్యే శిల్పా రైతాంగాన్ని మోసం చేశాడని అన్నారు. మూడు టీఎంసీలు ఉన్నపుడే రైతులను ఆదుకున్న తమ ప్రభుత్వం ఇపుడు ఎందుకు ఇవ్వడం లేదో రైతులు అర్థం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలని ఎమ్మెల్యే శిల్పాకు సవాలు విసిరారు. ప్రభుత్వ వ్యవస్థలు ఘాడిలో పడాలన్నా, రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా టీడీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పుష్పరాజ్, తలారి శ్రీనివాసులు, మల్లికార్జున, నాగేశ్వరావులతో పాటు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బొల్లవరం మహేశ్వర రెడ్డి, రామకృష్ణా రెడ్డి, భరద్వాజ శర్మ, తాటికొండ బుగ్గరాముడు, మైనార్టీ నాయకులు జాకీర్ ఖాన్, అన్వర్ ఖాన్, వైవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు మరువలేనివి – ఎంఈఓ శ్రీనాథ్



దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేస్తున్న దాతలు

**మిడ్తూరు, మేజర్‌న్యూస్:** మిడ్తూరు మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో చిన్నారుల దివ్యాంగులకు నందికొట్కూరు పల్లె ప్రియాంక సేవాసమితి ఆధ్వర్యంలో ఎంఈఓ శ్రీనాథ్ చేతులమీదుగా దివ్యాంగుల పరికరాలను మరియు ఆట వస్తువులను స్వచ్చందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందజేశారని ఎంఈఓ అన్నారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ దాతల సేవలు మరువలేనివని విద్యార్థుల భవిష్యత్తుకు దాతలు చేస్తున్న కృషి మరువలేనివని వస్తువులను, ఉపకరణాలను అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం ఫిజియో థెరపి క్యాంపును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీయస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి, సహిత, విద్య, ఉపాధ్యాయులు షెహనాజ్, ఫిజియో థెరపి వైద్యులు డాక్టర్ శ్రీధర్, సిబ్బంది రమాదేవి, చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## త్యాగరాజ వైభవంపై ధార్మిక ప్రవచనాలు

**– వైభవంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు**



వ్యాఖ్యానం చేస్తున్న దివి హయగ్రీవాచార్యులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలోని కోటవీధిలో వెలసిన శ్రీసీతారామ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానంలో త్యాగరాజ స్వామి 257వ ఆరాధన మహోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగాఆలయంలోని ప్రముఖ వ్యాఖ్యాత సంస్కృత పండితులు డాక్టర్ దివి హయగ్రీవాచార్యులచే త్యాగరాజ వైభవంపై ధార్మిక ప్రవచనాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే శాస్త్రీయ సంగీత కార్యక్రమం, హరికథ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి మాట్లాడుతూ త్యాగరాజు, బమ్మెరపోతన, కంచెర్ల గోపన్న భక్తి సామ్రాజ్యానికి శాశ్వత రాజులని కొనియాడారు. గత 71 సంవత్సరాల నుంచి రామాయణ కుటుంబ సభ్యులు శ్రీత్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు ఈ కార్యక్రమాలను నిర్వహించడం పట్ల పలువురు ధార్మిక రంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీత్యాగరాజ స్వామి దేవస్థానం ధర్మకర్త రామాయణం, శివరామకృష్ణ, శ్రీనివాసులు, సురేష్‌బాబు, పల్లా నాగరాజు, పత్తిమోహన్, బాలకొండారెడ్డి, సుధాకర్‌బాబు, రామ శర్మ, సునీల్‌శర్మ, భజన మండలి అధ్యక్షులు బాలనాగిరెడ్డి, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## ఆదోనిలో అవినీతి, భూకబ్జాలపై ఎంక్వయిరీ వేయండి

- **చంద్రబాబును విమర్శించే అర్హత ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డికి లేదు**
- **టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, దేవేంద్రప్పలు**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఎన్నడూ లేనివిధంగా ఆదోనిలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతుందనిటిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సాదీ రవూఫ్ లు ఆరోపించారు. మంగళవారం స్థానిక భాస్కర్‌రెడ్డి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మొన్న చంద్రబాబుపై ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేసిన కామెంట్లపై వారు మండిపడ్డారు. ఆదోనిలో జరుగుతున్న వాటి గురించే అశేషంగా హాజరైన జనం సాక్షిగా పత్తికొండ బహిరంగ సభలో అధినేత చంద్రబాబు మాట్లాడారని పేర్కొన్నారు. ఆదోని పట్టణంలో పరిశ్రమలు, మిల్లులు మూతపడటంతో ఉపాధిలేక యువకులు,చదువుకున్న విద్యార్థులు కూలీపనుల కోసం పల్లెటూళ్లకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదోనిలో అక్రమ మద్యం, క్రికెట్ బెట్టింగ్, పేకాట, మట్కా పేట్రేగిపోవడం వల్ల యువత చెడిపోతుందని వారు గుర్తు చేశారు. మహారాజు, యువరాజు, సామంత రాజులంతా ఒక టీం గా ఏర్పడి ఆదోనిని దోచుకు తింటున్నారని ఆరోపించారు. ఇటీవల ఎమ్మెల్యేపై వస్తున్న అవినీతి, భూకబ్జా ఆరోపణలపై వెంటనే సిబిఐ ఎంక్వయిరీ వేయించుకుని తన నిజాయితీని నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అప్పట్లో 5 ఎంపీలు ఉన్న చంద్రబాబు నాయుడు ప్రత్యేక హోదా కోసం కేంద్రంతో పోరాడారన్నారు. అయితే 25 ఎంపీలు ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హోదా కోసం ఎందుకు పోరాటాలు చేయడంలేదో ఎమ్మెల్యే తెలుసుకోవాలని సూచించారు. కేవలం 70 రోజులు ఆగితే వైసీపీ ప్రభుత్వం పోయి, టిడిపి జనసేన పార్టీలు అధికారంలోకి వస్తాయన్న ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నాయకులు

సూర్య
బుధవారం 31 | జనవరి 2024

# వైసీపీ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుంది.. ఎమ్మెల్యే గంగుల నాని

**అభివృద్ధిని చూసి ఓటు వేయండి..మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి**


షెటిల్ ఆడుతున్న మంత్రి,శాప్ చైర్మెన్,మాజీ ఎంపి,ఎమ్మెల్యే

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రభుత్వం క్రీడలకు ఇచ్చినంత ప్రోత్సాహం ఏ ప్రభుత్వం ఇవ్వలేదని శాసనసభ్యులు గంగుల నాని అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో మంత్రి రోజా షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి చేతుల మీదుగా ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా క్రీడాకారులను వెలుకి తీయడమే ప్రధాన లక్ష్యమన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడ ముఖ్యమని ప్రభుత్వం భావించిందన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో తాను డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశానని ఇండోర్ స్టేడియాన్ని ఈరోజు ప్రారంభించుకున్నామన్నారు. ఫైనల్ మ్యాచ్ ఇండోర్ స్టేడియంలోనే జరుగుతుందన్నారు. రెండు నెలల్లో స్టేడియం పూర్తి అయ్యిందని చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. స్థానిక టిడిపి మంత్రిగా ఉండి కూడా స్థానిక తెదేపా నాయకులు స్టేడియాన్ని ఏర్పాటు చేయలేకపోయారని కేవలం భూమి పూజకే పరిమితమయ్యారన్నారు.శాసనమండలి మాజీ విప్, రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 29కోట్లతో అభివృద్ధి పనులలో పూర్తిచేసి వాటిని ప్రారంభించామన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌సాకారం చేశారని ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలు, అంగన్వాడీలు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి గ్రామాల్లోనే అధికారులు వచ్చేలా చేశారన్నారు. లక్ష 30వేలఉద్యోగాలుయువతకు కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దే అని వైయస్సార్ తర్వాత వైయస్ జగన్ తోనే అబివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు హబీబుల్లా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, జడ్పిటిసి రాచంరెడ్డి లక్ష్మీదేవి, రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ వైసీపీ నాయకులు షేక్ బాబూలాల్,ఆర్డిఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఎంఎపీలు గజ్జలరాఘవేంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, తహసీల్దార్ లు హరినాధరావు,రవీంద్రప్రసాద్, ఎంపీడీవోలు మహబూబ్ ఖాన్, సుబ్బారెడ్డి మునిసిపల్ వైస్ చైర్మన్లు నాయబ్ రసూల్, మాదం మరియమ్మ, ఎంవీఎం రాజు, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, ముస్లిం నాయకులు షేక్ ఆజాద్, నజీర్, ఆమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రికులతో కలిసి ప్రార్థన


ప్రార్థనలు నిర్వహిస్తున్న భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణం నుండి 40 మంది ముస్లింలు ఉమ్రా యాత్రకు బయలుదేరారు. ఉమ్రా టూర్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ కొత్త మసీదు ఇమామ్ హఫీజ్ నయుముల్లా ఆధ్వర్యంలో 40 మంది ఉమ్రా యాత్రకు బయలుదేరారు.పట్టణంలోని ఈద్గా వద్ద వారితోకలిసి మాజీమంత్రి భూమా అఖిలప్రియ ప్రార్థన నిర్వహించారు.వారియాత్ర సజావుగా సాగాలని సంతోషంగా తిరిగి రావాలని వారి కుటుంబంతో పాటు ఆళ్లగడ్డ తాలూకా ప్రజలకు మొహమ్మద్ ప్రవక్త ఆశీస్సులు ఉండాలనని మన ప్రాంతమంతా సస్యశ్యామలంగా, సుఖ సంతోషాలతో, పాడి పంటలతోకళకళలాడాలని అక్కడ ప్రార్థనలు నిర్వహించాలని ఆమె కోరారు. ఆమెతో పాటు కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ కౌన్సిలర్ సలాం, చింతకుంట్ల రాంశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

**అమరవీరులకు, కోవిడ్ అమర వైద్యులకు ఘన నివాళి**




**నంద్యాల టౌన్, మేజర్ న్యూస్:** నంద్యాల లయన్స్ క్లబ్ మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిలో భాగంగా జాతీయ అమరవీరుల దినోత్సవం,కోవిడ్ అమర వైద్యులదినోత్సవంనిర్వహించారు. స్థానిక కళారాధన, దివ్యాంగుల సంఘం, లయన్స్ క్లబ్ కార్యాలయంలో,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పీవీ సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజుల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.ముందుగా జాతిపిత చిత్రపటానికి పూలమాలవేసి, కొవ్వొత్తులు వెలిగించి జాతీయ అమరవీరులకు,కోవిడ్ అమర వైద్యులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ తదితరులు మాట్లాడుతూ కోవిడ్ విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి వైద్యులు లక్షలాది ప్రజల ప్రాణాలు కాపాడిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను మరవరాదని వారి స్ఫూర్తితో సమాజసేవలో ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యం నిర్వహించాలని కోరారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కశెట్టి చంద్రశేఖర్, ఆంజనేయులు గుప్తా, ఎంపీ వి రమణయ్య, సాయి సందీప్,కళారాధన సభ్యులు పాత్రికేయులు పసుపులేటి జనార్ధన్, నటుడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళులు


నివాళులర్పిస్తున్న శ్యామ్‌సుందర్ గుప్త, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకుని గాంధీచౌక్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పలువురు నేతలు, సంఘాలు ఆయనకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మంగళవారం మహాత్మాగాంధీ విగ్రహానికి నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం, నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఏపీ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి బింగుమళ్ళ శ్యామ్‌సుందర్‌గుప్త, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు భవనాశి మహేష్, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాగరాజు, కాల్వ విజయశేఖర్, మామిల్ల నాగరాజు, మురళి, కశెట్టి చంద్రశేఖర్, జనార్ధన్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

**వైసీపీ నేత జడ్పీటీసీ గోకుల్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో:** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీచౌక్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి నంద్యాల జడ్పీటీసీ, వైసీపీ నేత గోకుల్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరనాథ్‌రెడ్డి, హుసేన్‌రెడ్డి, దస్తగిరి, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా ఆధ్వర్యంలో :** నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పడకండ్ల సుబ్రమణ్యం, సలాముల్లా, హుశేన్ తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మధు, కశెట్టి చంద్రశేఖర్

**బీజేపీ ఆధ్వర్యంలో :** నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, గంగాధర్, ఉపేంద్ర, లక్ష్మిరెడ్డి, చల్లామధు, స్వాతి, అరుణ, మధుర, పద్మ, బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి


గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు తక్కశిల సుబ్రహ్మణ్యం, తారా రాజశేఖర్, కెపి వీరన్న శెట్టి, చెరుకు రమేష్ లు పేర్కొన్నారు. మంగళవారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ మహాత్ముని సేవలు కొనియాడారు. గాంధీ కలలు గన్న దేశ అభివృద్ధికి విద్యార్థులు, యువకులు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయడం సిఎం జగన్‌రెడ్డికే సాధ్యం

**రాష్ట్రంలో మరోసారి వైకాపాదే అధికారం**
**పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**


విలేజ్ హెల్త్‌క్లీనిక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు, అధికారులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** దేశంలోనే నేడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ది పథంలో దూసుకుపోతుందని, పక్క రాష్ట్రాలు సైతం ఏపిలో సిఎం జగన్‌రెడ్డి పాలనలో అభివృద్దిని చూసి నివ్వరపోతున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు, పారిశ్రామికరంగంలో ఉన్నతస్థాయికి చేరుకుంటుందని, రాబోయే ఎన్నికలలో మరోసారి రాష్ట్రంలో వైయస్‌ఆర్‌పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలో నూతనంగా 2వ వార్డులో రూ.43.60లక్షలతో పూర్తి చేసిన సచివాలయం–2, 15వ వార్డులో వీరన్నగట్టు కొండ సమీపంలో రూ.20.80లక్షలతో విలేజ్‌హెల్త్ క్లీనిక్–3, కర్నూలు రోడ్డులో సొసైటీ పక్కన రూ.18లక్షలతో గ్రంధాలయ నూతన భవనాలను మంగళవారం పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.శ్రీదేవమ్మ, గ్రంధాలయ చైర్మన్ సుభాష్‌చంద్రబోస్, వైకాపా మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి, మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ముత్యాల శైలజ, జడ్పిటిసి సుంకన్నలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఆనాడు పాదయాత్రలో పత్తికొండ నియోజకవర్గ ప్రజల కష్టాలను కళ్ళార చూసిన వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి, 2019 ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన అనంతరం పత్తికొండ నియోజకవర్గ అభివృద్దిపై సిఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అందులో భాగంగానే వెల్దుర్తి మండలంలో మునుప్పెన్నడూ చూడని అభివృద్దిని చూస్తున్నామన్నారు. పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటంతోనే నియోజకవర్గంలోని ప్రతి మండలం నేడు అభివృద్దిలో దూసుకుపోతున్నాయన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో మరోసారి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేసుకొని, పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి మరింత అండగా నిలవాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. అనంతరం వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పారిశ్రామికవేత్త టి.సాయిప్రసాద్ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ దృష్టికి తీసుకురాగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సిఎం జగన్‌మోహన్ రెడ్డికి తెలియజేసి తప్పకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ జిల్లా కార్యదర్శి కె.ప్రకాష్, లైబ్రరీ అధికారులు కవితాభాయి, గోవిందరెడ్డి, రాఘవరెడ్డి, భాగ్యలక్ష్మి, రాధాబాయి, వెంకటేశ్వర్లు, పంచాయితీరాజ్ అధికారులు ఈఓఆర్‌డి నరసింహులు, పంచాయితీ ఇంచార్జ్ నాగేశ్వరరావు, సచివాలయాల ఉద్యోగులు, బ్రహ్మగుండం ఆలయ చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి, వైయస్‌ఆర్ పార్టీ నాయకులు గట్టు ఆరీఫ్, పట్టణ వైకాపా కన్వీనర్ వెంకట్‌నాయుడు, మండల నాయకులు శ్రీరామ్‌రెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు, వార్డు మెంబర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

**మిద్దూరు, మేజర్‌న్యూస్:** మిద్దూరు మండలంలోని పీరు సాహెబ్ పేట గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కుటుంబాలు సేందర్ రెడ్డి, పుల్లారెడ్డి, నాగలూటి సీనియర్ నాయకుడు వడ్డె రవీంద్ర, నందికొట్కూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇందుకు పీరు సాహెబ్‌పేట గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు సోమ సుందర్ రెడ్డి, పుల్లారెడ్డి ఆధ్వర్యంలో నాగటూటి మాజీ ఎంపీటీసీ దండగుల క్రిష్ణ మరియు సుబ్రమణ్యం, లక్ష్మన్న, క్రిష్ణ, ఎల్లనాగన్న, శివశంకర్, వీరాంజనేయులు, మధుమోహన్, ఎల్ల శేఖర్, ఎల్ల శివుడు, వెంకటేశ్వర్లు, వెంకట రమణ తదితరులు మాండ్ర శివానంద రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జగన్‌రెడ్డి బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి చేసిందేమి లేదని ఉమ్మడి జిల్లాలలో వడ్డెరులకు జీవనోపాధి కోల్పోవడానికి ప్రధాన కారణం జగన్ అవలంభించిన పథకాలేనని ముఖ్యంగా ఇసుక మాఫియా వల్ల వడ్డెరులు వారి వృత్తిని కోల్పోయారని అందువల్లనే వైసీపీని వీడి టీడీపీలోకి చేరుతున్నామని మాజీ ఎంపీటీసి క్రిష్ణ అన్నారు.



# రైతు కరువు కేకను జయప్రదం చేయండి

**డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**



ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** డోన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ డోన్, ప్యాపిలి మండలాలలో నేడు నిర్వహించే రైతుల కరువు కేక కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తరలివచ్చి జయప్రదం చేయాలని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటనలో మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్ళి డోన్ ఆర్‌డిఓ కార్యాలయం నందు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులందరూ టిడిపి పార్టీ కార్యాలయానికి చేరుకోవాలని ఆయన కోరారు.

# పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష



వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న వైద్యులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా వచ్చిందని సర్పంచ్లు లక్ష్మిదేవి,వైసీపి నాయకులు రాధికలు తెలిపారు. మంగళవారం మండలంలోని శెట్టివీడు పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పేస్ - 2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ సర్జన్ నాయబ్‌రసూల్,ఎముకలు,కీళ్ళ వ్యాధి నిపుణులు అభిరాజ్,స్థానిక వైద్యులు సుల్తాన కంటి వైద్య సహాయకురాలు సౌజన్యలు ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి ముందులను ఉచితంగా పంపిణీ చేసారు. కార్యక్రమం లో వైయస్సార్సీపీ నాయకురాలు రాధిక, ఎంపీటీసీ ఎద్దుల రాజేశ్వరి, నాయకులు ఎద్దుల లక్ష్మిరెడ్డి,పంచాయితీ కార్యదర్శి స్వప్న, ఎంపిహెచ్‌ఈఓ వెంకటేశ్వర్లు,వైద్య,ఆరోగ్య, సిబ్బంది, ఫార్మసిస్ట్ రాజేష్ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ నాయక్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా పెళ్లికానుక



పెళ్లికానుకను అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** కులమతాలకు అతీతంగా పెళ్లికానుకలను అందజేస్తున్నారు. బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అందులో భాగంగా బనగానపల్లె ఖాజివాడకు చెందిన షేక్ ఇస్మాయిల్ కూతురు వివాహానికి బీసీ రాజారెడ్డి పెళ్లికానుకను అందజేశారు. బనగానపల్లె నియోజకవర్గ పరిధిలో నిరుపేద ఆడబిడ్డల పెళ్లికి పెళ్లి పత్రికతో బీసీ రాజారెడ్డిని సంప్రదిస్తే వారు వెళ్లిన వారికి ఎవ్వరీ లేదనకుండా పెళ్లి కానుకను అందజేస్తున్నారు.

# దోమల నివారణకు హైపో ద్రావణం పంపిణీ: టీజీ భరత్



హైపో ద్రావణం పిచికారీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలు నగరంలో పెరిగిపోయిన దోమలను అరికట్టేందుకు ప్రజలకు ఉచితంగా హైపో ద్రావణం పంపిణీ చేస్తున్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ తెలిపారు. మౌర్య ఇన్‌లో నగర ప్రజల కోసం హైపో ద్రావణం అందుబాటులో ఉంచామన్నారు. మంగళవారం నగరంలోని 49వ వార్డుకు చెందిన టీడీపీ నేత కౌశిక్ ఆధ్వర్యంలో యూసుఫ్ మసీదు, ఎంసీ నాగప్ప వీధి, రోడ్డు నెంబర్ 8, 9 ప్రాంతాల్లో మురుగు కాలువల్లో హైపో ద్రావణం పిచికారీ చేశబూరు. తమ పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ సహాయంతో ఉచితంగా హైపో ద్రావణం తీసుకొని దోమలను తరిమికొట్టేందకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. అన్వర్‌బాష, రామమూర్తి, మహేష్, సునిల్ పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ సేవలు అజరామరం



మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్యులు

**అవుకుమేజర్,న్యూస్‌:** జాతిపిత మహాత్మాగాంధీ సేవలు అజరామరమని స్థానిక ఆర్యవైశ్య సంఘం వారు కీర్తించారు. గాంధీజి వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక వాసవీమాత ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి భారత జాతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్యం సిద్ధించడం కోసం గాంధీజీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని సమాజ సేవలో ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు మేడం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి తళ్లం సుబ్బనాగభూషనం, యువజన సంఘం అద్యక్షుడు తాలేపల్లి నాగేంద్ర కుమార్, శేఖర్, మాజీ యువజన సంఘం అద్యక్షుడు మల్లెల సునీల్ కుమార్ , సన్నితి శివ, పలువురు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మహాత్ముని అడుగుజాడల్లో నడుద్దాం..

**డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**




గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** జాతిపిత, మహాత్ముడు గాంధీ అనుసరించిన బాటలోనే నేడు పోరాటం చేసి రాష్ట్రంలో విధ్వంస పాలనకు ముగింపు పలకాలని, ప్రతి ఒక్కరు మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు డోన్, ప్యాపిలి మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, చాటకొండ శ్రీనివాసులు, గండికోట రామసుబ్బయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి వలసల రామకృష్ణలు టిడిపి నాయకులతో కలిసి మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ వర్ధంతిని అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్న సందర్భంగా దేశం కోసం మహోన్నత త్యాగాలు చేసిన దేశభక్తులను స్మరించుకుందామని, బ్రిటీష్ వారిని పారద్రోలేందుకు నాడు జాతిపిత అనుసరించిన బాటలోనే నేడు పోరాటం చేసి రాష్ట్రంలో విధ్వంస పాలనకు ముగింపు పలికి, మంచికి మద్దతు పలుకుతూ రామరాజ్య స్థాపనకు మన వంతు కృషి చేయడమే జాతిపితకు మనమిచ్చే అసలైన ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంధం శ్రీనివాసులు, ప్రజావైద్యశాల మల్లికార్జున, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, జయ్యన్న, రాముడు, కుమ్మరి సుధాకర్, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, ఎల్‌ఐసి శ్రీరాములు, మహమ్మద్‌రఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి 5కోట్ల ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు - మాజీ ఎమ్మెల్యే బీసీ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** తెలుగుదేశం పార్టీకి 5కోట్ల ప్రజలే స్టార్ కాంపెయినర్లు అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడిపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైనా ఇన్నర్ రింగురోడ్డు కేసులో జగన్ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలిందన్నారు. చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను కొట్టివేశారని ఈ జగన్ ప్రభుత్వానికి చంపపెట్టులాంటిందని అన్నారు. చంద్రబాబునాయుడిని ఇబ్బంది పెట్టాలని అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్‌కో పెట్టిన కేసులు తప్పుడువి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందని అన్నారు. సుప్రీంకోర్టు చేసిన వాఖ్యలకు ఇప్పటికైనా జగన్ రెడ్డి వైసీపీ నాయకుడు సిగ్గుపడాలన్నారు. ప్రతిపక్ష నాయకులమీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చుని కచ్చితంగా గెలుస్తుందని అన్నారు. అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం వైఫల్యాలను రా కదలి రా ద్వార చంద్రబాబునాయుడు ఎత్తిచూపుతున్నారని నెలరోజులపాటు అవిశ్రాంతంగా జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినా పోరాట యోధుడు చంద్రబాబు అన్నారు. 5కోట్ల మంది ప్రజలు తెలుగుదేశం పార్టీకి స్టార్ కంపెయినర్లుగా ఉన్నారన్నారు.

# ఎమ్మెల్యే గారూ.. చంద్రబాబును విమర్శించే స్థాయి నీది కాదు

- **అభివృద్ధితో పాటు లక్షలాది యువతకి దారి చూపిన మహానాయకుడు చంద్రబాబు**
- **మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**
- **చంద్రబాబుపై ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం**
- **ఆదోని అభ్యర్థి విషయంలో అధినేత చంద్రబాబు నిర్ణయమే ఫైనల్**
- **టిడిపి, జనసేన పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయని వెల్లడి**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ప్రక్కన ఉమ్మి సలీం, శ్రీకాంత్ రెడ్డిలు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిది కాదని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, యువనాయకుడు భూపాల్ చౌదరిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల చంద్రబాబుపై ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి ముఖ్యమంత్రిగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలను తెచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితో పాటు లక్షలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. మొన్న చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులుపెట్టి అన్యాయంగా 53 రోజులపాటు జైల్లో పెట్టినప్పుడు కూడా ఆయనకు మద్దతుగా ప్రపంచ నలుమూలల్లో ఉన్న తెలుగు వారందరూ రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలిపిన సంగతి అందరికీ తెలుసన్నారు. 1992 నుంచి హెరిటేజ్ సంస్థను స్థాపించి దేశవ్యాప్తంగా వ్యాపారాలు చేసి సంపాదించుకున్నారే తప్ప, చంద్రబాబు ఏనాడూ ప్రజల ఆస్తిని దోచుకోలేదని వ్యాఖ్యానించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని, అలాగే హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడమే గాకుండా లక్షలాది మంది యువతని సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుకే దక్కిందని కుండబద్దలు కొట్టారు. అలాంటి ప్రపంచస్థాయి గుర్తింపు ఉన్న మహానాయకుడి పట్ల సహనం కోల్పోయి మాట్లాడటం సరైందికాదు బ్రదర్ అంటూ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఉమ్మి సలీం సాక్ష్యాదారాలతో బయటపెట్టిన మీ భాగోతాలన్నిటిపై దమ్ముంటే వాటికి సమాధానం చెప్పాలని ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే సవాల్ విసిరారు. ఆదోనిలో మీరు ఏం చేశారో ప్రజలకు తెలుసు, మీ అంతరాత్మకు తెలుసన్నారు. అధికారం ఉంది కదా అని సీఎం జగన్మోహన్ రెడ్డి అండ చూసుకుని నీ స్థాయిని మరిచి మాట్లాడవద్దని హితవు పలికారు. వందరోజులు ఓపికపడితే అందరి బాగోతాలు బయటకు వస్తాయన్నారు. శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, గుడిసె కృష్ణమ్మ మిగతా సీనియర్ నాయకులను కలుపుకొని చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా కలిసి పని చేస్తామని వెల్లడించారు. ఆదోని టికెట్ విషయంలో టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ల నిర్ణయమే ఫైనల్ అని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు స్పష్టం చేశారు. టిడిపి, జనసేన పార్టీలు కలిసికట్టుగా పనిచేసి ఆదోనిలో విజయకేతనం ఎగరేస్తామన్నారు. టిడిపి సీనియర్ నాయకులు రామస్వామి, రంగస్వామినాయుడు, బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ, జయరాం, వీరేష్, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఈవిఎం యంత్రాల పనితీరుపై అవగాహన

**– పోలింగ్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



ఈవియం యంత్రాలపై అవగాహన కల్పిస్తున్న సబ్ కలెక్టర్

**ఆదోని,మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితిపై పర్యావేక్షణ అవసరమని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల కళాశాలలో ఉన్న 249, 250 పోలింగ్ కేంద్రాల్లో యంత్రాలను సబ్ కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించాలని ఎలెక్షన్ ఉప తహాశీల్దార్ ఏజాజ్ అహ్మద్ పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని బాలికల కళాశాల కేంద్రంలో పోలింగ్ కేంద్రం 249, 250 కేంద్రాల్లో ఈవిఎం యంత్రాల పనితీరుపై విద్యార్థులకు, ప్రజలకు సబ్ కలెక్టర్ అవగాహన కల్పించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సూపర్ వైజర్లు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

సూర్య



### ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు

## మాధవరం రామిరెడ్డి అభినందన



ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తమ సర్వీస్‌లో భాగంగా, సేంద్రీయ వ్యవసాయం గురించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించడానికి మాధవరం గ్రామాన్ని చేరుకొని టీడీపీ నాయకులు, మాధవరం రాఘవేంద్రరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఏడురోజులుగా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి చెందిన విద్యార్థులు తమదైనశైలిలో సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే ప్రతి ఒక్కరు సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు తెలియజేసే మంచి విషయమన్నారు. సేంద్రీయ వ్యవసాయం వలన తక్కువ పెట్టుబడులతో ఎక్కువ ఆదాయం వస్తాయని, ప్రకృతి, పర్యావరణాన్ని పరిరక్షించడం జరుగుతుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరు సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు చేస్తున్నసేవలను ఆయన కొనియాడుతూ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీ ప్రొఫెసర్ జనార్ధన్, సేంద్రీయ వ్యవసాయదారులు డాక్టర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## అమర వైద్యులకు నివాళులు

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్:** కోవిడ్ విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలు పణంగా పెట్టి వైద్యులు లక్షలాది ప్రజల ప్రాణాలను కాపాడిన వైద్యులకు బీజేపీ మైనార్టీ మోర్చ రాష్ట్ర నాయకుడు సయ్యద్ ముక్తార్ బాష నివాళులు అర్పించాడు. కోవిడ్ సేవలు అందించే క్రమంలో భారతదేశంలో 122మంది వైద్యులు తమ ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారిని స్మరించుకుంటూ కోవిడ్ అమర వైద్యుల దినోత్సవం జరుపుకున్నట్లు ఆయన తెలిపారు.

## అనాథ పిల్లలకు సరుకులు పంపిణీ



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న జై భీమ్ ఎమ్మార్పిఎస్ నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామానికి చెందిన ప్రశాంతమ్మ దంపతులు మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. జై భీమ్ ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు జానయ్య, జిల్లా కార్యదర్శి మాదిగ రత్నం ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని సందర్శించి వారికి నిత్యావసరుకులను అందజేశారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ, తల్లిదండ్రులు కోల్పోవడంతో పిల్లలు అనాథలుగా మారారని, ఇలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. స్థానిక అధికారులు కనీసం సందర్శించకపోవడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి పేదవారికి పింఛన్, ఇంటి స్థలం, పొలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత గిరిజనులు ఉద్యోగాలు వచ్చి స్థిర పడిన వారు మానవత్వంతో అనాథలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తు సుమాన, అనీల్ కుమార్, నరసింహులు, ఆదాం, లాజర్, సునీల్, ప్రభుదాస్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ కేసులు రిజెక్ట్ కాకుండా చూడండి



మాట్లాడుతున్న డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కేసులు రిజెక్ట్ కాకుండా చూసుకోవాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి అన్నారు. మంగళవారం జీజీహెచ్‌లోని ధన్వంతరి హాల్ వివిధ విభాగాల హెచ్ఓడీలతో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలు ఇచ్చిన టార్గెట్లను బాగా చేశారని అభినందించారు. ఆసుపత్రిలో ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ బాగా చేశారన్నారు. అనంతరం అరుదైన శస్త్రచికిత్సలు చేసిన డాక్టర్లు అనంత్, సీతరామయ్య, విశాల, శ్రీహరి, రామక్రిష్ణనాయక్, రామ్‌బాలాజీ నాయక్, మోహన్, శశాంక్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డాక్టర్లు సుధాకర్, శ్రీహరి, వెంకటేశ్వరరావు, రాధారాణి, ఇక్బాల్ హుసేన్, శ్రీనివాసులు, వెంకటరమణ, శివబాలనగాంజన్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారం



తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామ పంచాయతీల్లో ప్రజలకు తాగునీటి సమస్యల పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, సర్పంచ్ గౌరవ సలహా దారుడు గూటుపల్లి రవి అన్నారు. మంగళవారం గ్రామానికి మంచినీరు సరఫరా చేసే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే శ్రీదేవమ్మను కోరగా ఆమె నిధులు మంజూరు చేయడంలో బోర్లు వేయించడం జరిగిందన్నారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కార మైందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సందీప్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి చంద్రబాబు చేసిందేమీ లేదు

### – నగర మేయర్ బి.వై.రామయ్య



మాట్లాడుతున్న బి.వై.రామయ్య

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రానికి చంద్రబాబు చేసిందేమీ లేదని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై.రామయ్య అన్నారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన కుట్రలో అన్నింటికి ప్రజల దగ్గర సమాధానం ఉందన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేందుకే చంద్రబాబు ఉన్నాడన్నారు. సింగిల్‌గా పోటీ చేసే ధైర్యం లేక పవన్‌ను అడ్డం పెట్టుకున్నారన్నారు. దమ్ముంటే ఎన్నికల్లో సింగిల్‌గా పోటీ చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఘనవిజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్వేతారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు బహిరంగ సభ విజయవంతం



**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పత్తికొండలో నిర్వహించిన బహిరంగ సభ విజయవంతమైందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వైపపా ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. వైకాపా పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. తెలుగుదేశం పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందడం సాధ్యమన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారన్నారు.

# అహింసతో దేశానికి స్వాతంత్రం తెచ్చారు



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** అహింస విధానంలో దేశానికి స్వాతంత్రం సాధించవచ్చని మహాత్మ గాంధీజీ నిరూపించారని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం నగరంలోని బుధవారపేటలోని దళితవాడలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మ గాంధీ శాంతియుత పద్ధతితో దేశానికి స్వాతంత్రం తెచ్చారన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు నడవాలన్నారు. ఇదే మనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

### బీజేపీ పట్టణ కార్యదర్శిగా

## చల్లా మద్దిలేటి నియామకం



బీజేపీ పట్టణ కార్యదర్శిగా చల్లా మద్దిలేటికి నియామక పత్రం అందజేసిన అభిరుచి మధు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల బీజేపీ పట్టణ కార్యదర్శిగా చల్లా మద్దిలేటిని నియమించినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు. నంద్యాల బీజేపీ కార్యాలయంలో నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు సమక్షంలో వడ్డెర సంఘానికి చెందిన చల్లా మద్దిలేటిని ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర సంఘం వారితో ఓట్లు వేయించుకుంటూరు కాని పదవులు, సమస్యలు పరిష్కరించరన్నారు. కొద్ది రోజుల క్రితమే బీజేపీ పార్టీలో చేరిన నాకు నాయకులు మంచి గుర్తింపునిచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని చల్లా తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

### జాతిపిత ఆశయ సాధన కోసం

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### – కాంగ్రెస్ ఇంఛార్జీ

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప పేర్కొన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని కృషి ఘనత గాంధీకే దక్కిందన్నారు. గాంధీ జీవిత పర్యాంతం సత్యం అహింస శాంత మార్గాల ద్వారా స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులు అని కొనియాడారు. నేటి యువత మహాత్మాగాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశ రక్షణ కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్రం విధ్వాంస పాలనకు ముగింపు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పార్టీ సీనియర్ నాయకుడు సాయినాథ్, ఆదోని యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, యువ నాయకుడు శ్రీనిత్, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జయరాం, నాయకులు మాణిక్య రాజు, రామన్న యాదవ్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే ప్రజలకు సంక్షేమం

### – మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



మాట్లాడుతున్న గౌరు చరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందుతుందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 31వవార్డులో బాబుష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, టీడీపీ, జనసేన నాయకులు పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, వాకటి మాధవి, మాదేష్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, శైలజయాదవ్, ఆదం, మల్లికార్జున, రామక్రిష్ణ, షబ్బీర్, తిరుమలేష్, సునీల్, రామక్రిష్ణ, జవ్వాజి గంగాధర్‌గౌడ్, ధనుంజయ, కేతూరు మధు, చిన్నబీచుపల్లి, వంగాల జనార్ధర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, జయన్న, చంద్ర, హేళీశ్వర్‌రెడ్డి, వీరేంద్రకుమార్, సందీప్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం తన నివాసంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సూర్య తెలుగు దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందు తుందన్నారు. ప్రజలకు, ప్రజాప్రతి నిధులకు వారధిగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# దిశా వన్‌స్టాప్ కేంద్రం తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని దిశా వన్ స్టాప్ కేంద్రం, మానసిక వికలాంగుల వార్డును మంగళవారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సిహెచ్.వెంకటనాగశ్రీనివాసరావు పరిశీలించారు. కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్యుడు నాగేశ్వరరావు, జిల్లా మేనేజర్, వైద్యసిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### కాంట్రాక్ట్ పద్ధతిన

# జల్ జీవన్ మిషన్ పనుల నిర్వహణ



మాట్లాడుతున్న భీమశంకర్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** కమ్యూనిటీ కాంట్రాక్టిం పద్ధతి ద్వారా జల్ జీవన్ మిషన్ పనుల నిర్వహణ జరుగుతుందని జల్ జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్టు పర్యవేక్షణ విభాగం జిల్లా సమన్వయ కర్త భీమశంకకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జల్ జీవన్ మిషన్‌పై ఎంపీడీవో శివనాగప్రసాద్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భీమశంకర్‌రెడ్డి మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పనుల నిర్వహణకు గ్రామస్థాయిలో గ్రామ జల సంఘాలను ఏర్పాటు చేసి కాంట్రాక్టింగ్ పద్ధతి ద్వారా పనులను నిర్వహించి ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిని ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీటిని అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు ఘన సన్మానం



ఎంపీడీవోను సన్మానిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఓర్వకల్లు ఎంపీడీవో శివనాగప్రసాద్‌కు మంగళవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శివనాగ ప్రసాద్ అనంతపురం జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అధికారులకు బదిలీలు సహజమని, ఎక్కడకు వెళ్లిన ఉద్యోగులు, సిబ్బందితో మమేకమై మండలాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీబ సుబ్బరాయుడు,పంచాయతీ కార్యదర్శులు, ఎంఈవో ఓంకార్‌యాదవ్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచానికి జాతిపిత మహాత్మగాంధీ ఆదర్శప్రాయుడు



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** ప్రపంచానికి జాతిపిత మహాత్మాగాంధీ ఆదర్శప్రాయుడని ఆర్యవైశ్య సంఘము అధ్యక్షుడు మోహన్ రావు,వనిత క్లబ్ ఫౌండర్ విజయలక్ష్మి, వాసవి క్లబ్ అధ్యక్షుడు సుబ్బయ్య గుప్తా లు అన్నారు.మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక అమ్మవారిశాల యందు గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.గాంధీజి ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి మధు సురేంద్ర,వనిత క్లబ్ అధ్యక్షురాలు సుభాషిణి,సభ్యులు ఇందుమతి, నాగజ్యోతి,ఆయా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### రాజకీయ ఒత్తిళ్లతో ఎస్ఐ బదిలీ అనే "సూర్య వార్తకు స్పందన"

# ఎస్సై శ్రీనివాసులు బదిలీని నిరసిస్తూ సిపిఐ రాస్తారోకో




**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** నిజాయితీగల అదికార్లు ఒకేచోట పట్టుమని పదినెలలు కూడ పనిచేయని రోజులు దాపురించాయి. నిజాయితీగా,సమాజంపట్ల భాధ్యతగల అదికారిగా సమాజికసేవలు చేసే యస్ఐ శ్రీనివాసులును రాజకీయ ఒత్తిల్లతోనే కేవలం 8 నెలలకే బదిలీ బహుమానమా అనే శీర్షిక మేజర్ న్యూస్ లో ప్రచురితమైంది 'సూర్య పాటకులకు విదితమే. ఈ శీర్షిక పై స్పందించిన వామపక్షాలు మంగళవారం పట్టణంలో పెద్దెత్తున రాస్తారోకోను నిర్వహించాయి. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో, కోడుమూరు ఎస్సై శ్రీనివాసులు బదిలీ చేయరాదని ,సిపిఐ మండల కార్యదర్శి బి రాజు అధ్యక్షతన ,రాస్తారోకో నిర్వహించారు .ఈ రాస్తారోకోలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ ,,బి రాజు ,సిఐటియు మండల కార్యదర్శి బజ్జీల వీరన్నలు మాట్లాడుతూ, కోడుమూరుకు గత ఎనిమిది నెలలు క్రిందట వచ్చినటువంటి ఎస్సై శ్రీనివాసులు ఎన్నో సేవలు చేశారని ,ప్రజలకు ఎప్పుడు ఆపద వచ్చినప్పుడు, చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ ,ప్రజలకు అండగా నిలబడ్డాడని వారు తెలిపారు.అలాంటి మంచి ఎస్సైని ఎనిమిది నెలలు లో ఎలా బదిలీ చేస్తారని వారు ప్రశ్నించారు.నీతి నిజాయితీగా పనిచేస్తూ, ఎవరి దగ్గర లంచం తీసుకోకుండా, ప్రజల కొరకు రక్షణగా, రక్షణ బటులుగా చట్టం ఎల్లప్పుడూ ఉంటుందనే దిశలో ఆయన పని చేశారని వారు తెలియజేశారు .అటువంటి మంచి ఎస్సైని ఇవాళ పోలీస్ పై అధికారులు బదిలీ చేయడం చాలా బాధాకరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఎస్సై బదిలీని ఉపసంహరణ చేసుకోవాలని, లేని పక్షంలో తాము పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని, ఆందోళన నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఎంతోమంది ఎస్ఐలు ఇక్కడ పనిచేశారు కానీ, ఇప్పుడు ఉన్నటువంటి ఎస్ఐ శ్రీనివాసులు ఏ రాజకీయ పార్టీలకు తల వగ్గలేదని, అసాంఘిక కార్యాలపై, అల్లరి మూకలపై ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు అర్ధరాత్రి తెలియజేసిన అక్కడికి వెళ్లి అక్కడ సమస్యలు ఉన్న పరిష్కారం చేశారని, ఇంత మంచి ఎస్సైని మేము పోగొట్టుకోలేమని, మరో మూడేళ్ల పాటు ఇదే ఎస్సైని ఇక్కడే కొనసాగించాలని వారు తెలియజేశారు.కోడుమూరు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అందరు కూడా ఈ విషయంలో ఏకమైతారని పై అధికారులు గుర్తించి ,ఈ బదిలీని నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం , కోడుమూరు సిఐ మన్సూరుద్దీన్ గారు విషయం తెలుసుకుని పై అధికారుల దృష్టికి నేను తీసుకొని పోయి ఈ సమస్యను పరిష్కరిస్తానని పోలీసు వారి ద్వారా తెలియజేస్తే వారు రాస్తారోకోని విరమించారు.ఈ రాస్తారోకోలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మధు, ఏఐటీయూసీ నాయకులు బజారి ,పెద్ద రాముడు, రమేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు లింగం బాలకృష్ణ ,రైతు సంఘం నాయకులు గొల్ల రాజు ,పెద్ద శివుడు, మద్దిలేటి ,గొర్ల సంఘం నాయకులు శ్రీరాములు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు ,రాముడు స్థానిక ప్రజలు అందరు కూడా పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే

### – ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి




ఇంటి పట్టాలు అందజేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో సర్పంచ్ చంద్రగోవర్ధనమ్మ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధదారులకు మంజూరైన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. టీడీపీ నాయకులు చేస్తున్న ప్రతి ఆరోపణ అవాస్తమన్నారు. అనంతరం రూ. 5లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్‌యార్డు ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, తహసీల్దార్ శివప్రసాద్రెడ్డి, సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ లోటరీబాష, వైసీపీ నాయకులు పెద్దస్వామి, నాగతిరుపాలు, గుర్రాల చెన్నారెడ్డి, వెంగన్న, గోప రమణారెడ్డి, మోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అహింసావాది జాతిపిత మహాత్మగాంధీ



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** అహింసావాది జాతిపిత మహాత్మగాంధీ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాబురావు అన్నారు. మంగళవారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మహాత్మగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్మగాంధీ అడుగు జాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు వెంకటన్న, దామోదరం రాధాక్రిష్ణ, బతుకన్న, సత్యనారాయణగుప్తా, చంద్రశేఖర్, ప్రమీల, షేక్ ఖాజాహుసేన్, ఎజాస్‌అహ్మద్, కార్తీక్, కొత్తపేట మున్నా, ఖాద్రిపాష, అభినాయుడు, ప్రతాప్, కెవి.లక్ష్మి, లలిత, కరుణమ్మ, పుష్పలీల, రాజేశ్వరి పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయండి : యుటిఎఫ్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపి యుటిఎఫ్ నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలో నేటి 2024 ఫిబ్రవరి 3వ తేది వరకు చేపట్టే రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయవాలని యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు కృష్ణనాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని ఏనుగుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 1వ తేదిన వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారిగా పోరాటాలు చేస్తున్నామన్నారు. మిగిలిన అరియర్లు, సంపాదిత సెలవుల ఎన్ క్యాష్‌మెంట్ మొదలైనవి ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించారు. 12వ పిఆర్‌సి విధివిధానాలను రూపొందించాలని, 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

రిలే నిరాహారదీక్షలో భాగంగా నంద్యాల పట్టణంలో ఫిబ్రవరి 1వ తేదిన నిర్వహించే కార్యక్రమంలో డోన్ డివిజన్ పరిధిలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల నుండి ఎక్కువ సంఖ్యలో యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు హజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు బొజ్జన్న, నాగమద్దయ్య, సాలయ్య, మారతమ్మ, వాణీభాయి, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# కర్నూలు బరిలో మళ్లీ నేనే ఉంటా..!

**– రాజకీయాల్లో కుట్రలు సహజమే**
**– అయినా అంతా కలిసి పని చేస్తాం**
**– వైఎస్ జగన్‌ను మరో సారి సీఎం చేస్తాం**



కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

**కర్నూలు, సూర్య ప్రతినిధి :** కర్నూలు శాసన సభా స్థానం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ తరపున మరో మారు తానే రంగంలో ఉంటానని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ధీమా వ్యక్తం చేశారు. తాను నియోజకవర్గంలో చేసిన సేవ కారణంగా తనకు సర్వే నివేదికలు అనుకూలంగా ఉంటాయన్న నమ్మకం ఆయన వ్యక్తం చేశారు. కర్నూ లు శాసన సభ స్థానం నుంచి వైసిపి అభ్యర్థి ఎంపికపై అధిష్టానం ఇంకా నిర్ణయం ప్రకటించలేదు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌తో సూర్య ప్రతినిధి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఆధిపత్యం కోసం ఎత్తులు, పై ఎత్తులు వేయడం, కుట్రలు పన్నడం సహజమేనని ఆయన అన్నారు. అయితే తమ పార్టీలో కొంత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉంటుందని దీని వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయం కాబట్టి పోటీ చేసేందుకు అనేక మంది ఆశావాహులు ఉంటారని అయితే చివరకు మళ్లీ తననే పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేస్తుందన్న విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా వస్తున్న కోట్ల ఆదాయాన్ని కాదనుకొని రాజకీయాల్లోకి రావాలన్న ఆసక్తి ఎందుకు కలిగిందన్న ప్రశ్నకు ఆయన సమా ధానం ఇస్తూ తమ కుటుంబం రాజకీయంగా పని చేసిందని తెలిపారు. గతంలో తన తండ్రి దివంగత కోట్ల విజయ భాస్కరరెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డిల విజయం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఆ తరువాత తన సోదరుడు కూడా కొంత కాలం ప్రజారాజ్యం పార్టీ తరపున రాజకీయాల్లో పాల్గొన్నా కొద్ది రోజులకే తప్పుకున్నారని వెల్లడించారు. ఇక తాను కూడా అమెరికాలో ఉన్నప్పటికీ కర్నూలు వార్తలు నిత్యం తెలుసుకొంటూ ఉండేవాడినని తెలిపారు. ఈ నేపథ్యంలో దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి మరణం ఆ తరువాతి పరిణామాలు తనను రాజకీ యాల వైపు తీసుకెళ్లాయని తెలిపారు. వైఎస్ మరణంతో వైఎస్ జగన్‌పై కాంగ్రెస్ పన్నిన కుట్రలు కారణంగా జైలుకు వెళ్లడం తనను బాధించిందన్నారు. ఆయనను జైలులో కలిసి మాట్లాడానని పేర్కొన్నారు. వైసిపిలో చేరిన నాటి నుంచి తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన 2019 వరకు అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డానని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన కొద్ది రోజులకే కరోనా కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే తాను ఇంట్లో కూర్చోవడం తనకు ఇష్టం లేదని తెలిపారు. దాంతో ప్రజల సంక్షేమాన్ని ఆశించి బయటకు వచ్చి కరోనాపై ప్రజలను అప్రమత్తం చేస్తూనే కరోనా సోకిన వారికి అవసరైన వైద్య సదుపాయాలు కల్పించడంలో తన వంతు పాత్ర పోషించానని తెలిపారు. అమెరికాలోని తన మిత్రుల ద్వారా వందల సంఖ్యలో ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్ తెప్పించానని అలాగే కేవలం కరోనా సోకిన వారిని ఆసుపత్రికి తీసుకువచ్చేందుకు ప్రత్యేకంగా ఒక అంబులెన్స్‌ను సిద్ధం చేశానని పేర్కొన్నారు. ఇక కరోనా వ్యాధితో మరణించిన వారిని వారి మత, కుల సాంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించామని తెలిపారు. ఇందు కోసం తన వెంట ఉన్న కొంత మంది యువకులను ఆ పని కోసం నియమించామని పేర్కొన్నారు. కొన్ని అంత్య క్రియల్లో తాను స్వయంగా పాల్గొని నిర్వహించానని తెలిపారు. మరణ ఘడియలు సంభవిస్తే ఎక్కడా తప్పించుకోలేమన్న విషయాన్ని తాను విశ్వసిస్తానని హాఫీజ్ ఖాన్ అన్నారు. దీని కారణంగా కరోనా రోగులకు, మృతులకు సేవ చేయడానికి వీలైందని వెల్లడించారు. కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన రెడ్డితో తనకు వ్యక్తిగత విబేధాలు లేవని కుర్చీ కోసం ఏర్పడిన విబేధాలు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఇది టీ కప్పులో తుఫానుగా ఆయన అభివర్ణించారు. కర్నూలు శాసన సభ పరిధిలో గత అయిదేళ్లలో సంక్షేమం కోసం రూ.2వేల కోట్లు, అభివృద్ధి కోసం మరో రూ.2వేల కోట్లు ఖర్చు చేశామని ఎమ్మెల్యే వివరించారు. నగరంలో ప్రజల కోసం అనేక పార్కులు అభివృద్ధి చేశామని సిమెంటు రహదారులు నిర్మించామని అలాగే మురుగు నీటి పారుదల వ్యవస్థను మెరుగు పర్చామని వెల్లడించారు. నగర ప్రజల దాహార్తి తీర్చడానికి అనేక చర్యలు తీసుకున్నామని వివరించారు. ముఖ్యమంత్రి జగన్ వద్దకు ఏ పని కోసం వెళ్లినా కాదనకుండా నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. నగరాభివృద్ధికి సహకరించిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# భారీగా వెండి పట్టివేత..వెండి విక్రేత అరెస్టు



జగదీష్‌తో నాల్గవ పట్టణ పోలీసులు

**కర్నూలు క్రైం మేజర్‌న్యూస్ :** తమిళ నాడు రాష్ట్రం చెలం పట్టణానికి చెందిన జగదీష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి భారీగా వెండిని స్వాధీనం చేస్కున్నట్లు నాల్గవ పట్టణ సిఐ శంకరయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే..తమిళనాడు రాష్ట్రంలోని చెలం పట్టణానికి చెందిన జగదీష్ అనే వ్యక్తి తమిళనాడులో తక్కువ రేటు వెండి బిస్కెట్లును కొనుగోలు చేసి కరిగించి ఆభరణాలుగా తయారు చేసి ఉమ్మడి కర్నూలు జిల్లాలో విక్రయిస్తున్నాడన్న సమాచారంతో నాల్గవ పట్టణ సిఐ శంకరయ్య తన సిబ్బందితో దాడి చేసి అతని వద్ద నుండి 58.565 గ్రాముల వెండిని మంగళవారం స్వాధీనం చేసుకు న్నారు.గత కొన్ని రోజులుగా ఇదే విధంగా వ్యాపారం కొనసాగిస్తున్న జగదీషు ఉదయం తమిళనాడు నుండి కర్నూలుకు వచ్చి బళ్ళారి చౌరస్తా వద్ద దిగి ఆటో ఎక్కుతుండగా సి.ఐ శంకరయ్య దాడి చేసి అతని వద్ద ఉన్న వెండిని స్వాధీనం చేసుకొని విచారణ మొదలు పెట్టారు.జగదీష్ అనే వ్యక్తి పై విధంగా ఉమ్మడి జిల్లాలో వ్యాపారం చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నాడని తెలిపాడని సి.ఐ శంకరయ్య తెలిపారు.9 ప్లాస్టిక్ బ్యాగుల్లో ఉన్న వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని వాటి విలువ రూ.45 లక్షల 33 వేలు ఉంటుందని తెలిపారు.తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఎస్సై సునీల్‌కుమార్,క్రైం పార్టీ పోలీసులు నాయక్,షాకీర్,ఖాద్రి,మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

# నిధుల ఖర్చు వివరాలను వెంటనే సమర్పించండి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** మెగా సోలార్ పార్క్ ఏరియా గ్రామ పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల ఖర్చుల వివరాలను వెంటనే సమర్పించాలని జిల్లాకలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళశారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ మెగా సోలార్ పార్క్ లోకల్ ఏరియా డెవలప్‌మెంటట 14వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాల పనుల ఖర్చులను సమీక్షించారు. మెగా సోలార్ పవర్ కార్పొరేషన్ ద్వారా నంద్యాల, కర్నూలు జిల్లాలకు సంబంధించిన ఖర్చు వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఖర్చు వివరాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సీపీవో హిమప్రభాకర్ రాజు, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మద్దన్న, ఆయా శాఖ అధికారులు, గ్రీన్‌కో ఏజీఎం చెంచయ్య , డిప్యూటీ మేనేజర్ శివకుమార్, సీనియర్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

# దుప్పిమాంసం స్వాధీనం .. ఇద్దరికి రిమాండ్

**– వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు –రేంజర్ పట్టాభి**



దుప్పిమాంసం,ముద్దాయిలను అదుపులోకి తీసుకున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** దుప్పిని వేటాడి మాంసం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు రేంజర్ పట్టాభి తెలిపారు. రేంజర్ పట్టాభి వివరాల మేరకు కొత్తపల్లి మండలం చిన్నగుమ్మడాపురం గ్రామ సమీపంలో కరెంట్ ద్వారా చుక్కల దుప్పిని వేటాడి దుప్పి మాంసాన్ని విక్రియిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో చిన్న గుమ్మడాపురం గ్రామానికి చెందిన కదిరి చిన్న పుల్లన్న, ఎర్రమఠం గ్రామానికి చెందిన వరధన సామేలు అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి కిలో చుక్కల దుప్పి మాంసం, దుప్పి తలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. దుప్పిని వేటాడిన వారిలో ముగ్గురు వ్యక్తులు ఉండగా ముసలిమడుగు గూడేనికి చెందిన పులిచెర్ల మూగన్న పరారిలోఉన్నట్లు తెలిపారు. త్వరలోనే పరారిలో ఉన్న ముద్దాయిని అదుపులోకి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అదుపులోకి తీసుకున్న ఇద్దరు వ్యక్తులను ఆత్మకూరు కోర్టులో హాజరు పరచగా ఫిబ్రవరి 2వ తేది వరకు జడ్జి రిమాండ్‌కు ఆదేశించారని తెలిపారు. అడవిని, అడవిలో జీవించే వన్యప్రాణులను వేటాడం చట్టరీత్య నేరమని ,వాటికి విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సహించేది లే దని అన్నారు. వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అలా కాదని, ఇష్టానుసారంగా అడవిని నాశనం చేయడం, వన్యప్రాణులను వేటాడం లాంటివి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రేంజర్ పట్టాభి హెచ్చరించారు. అనుమానిత వ్యక్తులు అటవీ సమీప ప్రాంతాల్లో తారస పడితే అటవీ శాఖ అధికారులు సమాచారం ఇచ్చి అటడవిని, వన్యప్రాణులను కాపాడాలని కోరారు.ఎఫ్ఎస్ఓ సి. నాగేశ్వరావు, సిబ్బంది పాములేటి, ప్రొటక్షన్ వాచర్లు, బేస్క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది

**– ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రుప్రతాప్‌రెడ్డి**



మాట్లాడుతున్న బిర్రు ప్రతాప్‌రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రుప్రతాప్‌రెడ్డి అన్నారు. సర్పంచుల న్యాయమైన 16డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కర్నూలు నగరంలోని ధర్నాచౌక్ లో సర్పంచులు నల్లకండువాలు, నల్ల బ్యాడ్జిలతో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిర్రు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను రాష్ట్ర దారి మళ్లించడం దారుణమన్నారు. దీంతో పంచాయతీల్లో సర్పంచులు ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేక పోతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకొని దారి మళ్లించిన నిధులను పంచాయతీల ఖాతాల్లో జమ చేయాలన్నారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల సత్తా రాష్ట్ర ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి భూమా వెంకట వేణుగోపాల్‌రెడ్డి, సహకార్యదర్శి రామచంద్రుడు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు భాగ్యరత్న, కార్యదర్శి దామోదర్‌రెడ్డి, సుధాకర్, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# అఖిలప్రియకు షాక్ ఇచ్చిన కుటుంబం

**రాబోయే ఎన్నికల్లో భూమా కిషోర్ రెడ్డి కే మా మద్దతు...**
**స్పష్టం చేసిన భూమా కుటుంబం**

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి భూమా అఖిలప్రియకు భూమా కుటుంబం షాక్ ఇచ్చింది. రాబోయే ఎన్నికల్లో మా కుటుంబం మద్దతు భూమా కిషోర్ రెడ్డి కే అని భూమా కుటుంబం స్పష్టం చేసింది. మంగళవారం భూమా కిషోర్ రెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశంలో భూమా కిషోర్ రెడ్డి తో కలిసి భూమా కుటుంబంపాల్గొన్నారు.మాజీ మిల్క్ డైరీ చైర్మన్ భూమా నారాయణరెడ్డి, భూమా నాగిరెడ్డి సోదరి దేవి, భూమా మహేశ్వర రెడ్డి, భూమా మహేశ్వరి, భూమా వీరభద్ర రెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భూమా కుటుంబం ఎలా వెళ్లాలి అని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. భూమా క్యాడర్ ఆళ్లగడ్డ ప్రజలకు కూడా కన్ఫ్యూజన్ గా ఉందని రాబోయే ఎన్నికల్లో భూమా కుటుంబం అంతా నా వెంటే ఉంటారని వారి మద్దతు నాకే అని నువ్వు మా కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. భూ మా అఖిలప్రియ వ్యవహార శైలితోనే భూమా కుటుంబం పరువు



భూమా కిషోర్ రెడ్డి తో కలిసి సమావేశంలో పాల్గొన్న భూమా కుటుంబం

దిగజారిందని కిషోర్ రెడ్డి ఆరోపించారు. 2019వ సంవత్సరంలో తాను బిజెపిలో చేరేముందు భూమా కుటుంబ సభ్యులతో అందరితో మాట్లాడే చేరానన్నారు. ఆనాటి నుండి ఆళ్లగడ్డ తాలూకాలో బిజెపిని బలోపేతం చేయడం జరిగిందని క్యాడర్ను బలోపేతం చేసుకున్నామన్నారు. ఫిబ్రవరి 5 లేదా 7వ తేదీ నుండి ఆళ్లగడ్డ నుంచి బిజెపి తరఫున ప్రచారం చేస్తామన్నారు. పొత్తులు అనేది కేంద్ర బిజెపి పార్టీ నిర్ణయం అని వారు మాకు దశ దిశ నిర్దేశం చేశారని అందుకే ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆళ్లగడ్డకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే భూమా నాగిరెడ్డి పుట్టినరోజు 9వ తేదీ అని భూమా అఖిలప్రియ అబద్ధం చెప్పించిం దని భూమా కిషోర్ రెడ్డి విమర్శించారు ఆళ్లగడ్డ తాలూకాలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అలాగే ఆళ్లగడ్డ పట్టణంలో కౌన్సిలర్లను బిజెపి తరఫున పోటీ చేసి గెలిపించుకున్నామని తాలుకాలో బిజెపి బలంగా ఉందని అలాగే భూమా క్యాడర్ కూడా మద్దతు నాకు ఉంటుందన్నారు. భూమా అఖిలప్రియ వెంట క్యాడర్ ఎవరు లేరన్నారు. ఆమె వ్యవహార శైలి తోనే కోట కందుకూరు, లింగం దిన్నెలో ఉప ఎన్నికల్లో అభ్యర్థులు ఓడిపోయారన్నారు. పొత్తులో భాగంగా తనకు సీటు రాకపో యినా ఆళ్లగడ్డ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానన్నారు. భూమా కుటుంబం మద్దతుతో తాను ఆళ్లగడ్డ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగుతున్నానన్నారు. మాజీ మిల్క్ డైరీ చైర్మన్ భూమా నారాయణరెడ్డి మాట్లాడుతూ భూమా కిషోర్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డితో నాకు ఎంతో అనుబంధం ఉండేదని మా కుటుంబం మద్దతు అంతా భూమా కిషోర్ రెడ్డికే అన్నారు. భూమా మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2019లోనే తన సోదరుడు భూమా కిషోర్ తో కలిసి బిజెపిలోకి చేరానని ఆయనకు తన మద్దతు ఉంటుందన్నారు. భూమా నాగిరెడ్డి చెల్లెలు దేవి, మహేశ్వరి,వీరభద్ర రెడ్డిలు మాట్లాడుతూ భూమా కిషోర్ రెడ్డి కే మా పూర్తి మద్దతు అన్నారు. ఆయన ఏ పార్టీ నుండి పోటీ చేసిన భూమా కుటుంబం మద్దతు ఉంటుందన్నారు.భూమా కుటుంబ అల్లుడు కాటసాని రఘునాథరెడ్డి తాను పంపిన వీడియోలో మాట్లాడుతూ భూమా కిషోర్ రెడ్డి కి నా పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.